# నిజామాబాద్ పార్లమెంట్ బరిలో
# కాంగ్రెస్ పార్టీ నుండి ఆరెంజ్ ట్రావెల్ అధినేత?

**అరవింద్‌కి సరైన ప్రత్యర్థి అని చర్చ**

**రాహుల్ గాంధీతో మంచి సత్ సంభందాలు ఉన్నాయని పార్టీలో గుసగుసలు**

**సామాజ సేవకుడిగా మంచి గుర్తింపు ఉందని టాక్...**



సునీల్ కుమార్ రెడ్డి



వాయిస్ టుడే ప్రతినిధి (నిజామాబాద్ జిల్లా) తెలంగాణ లో కాంగ్రెస్ ఉపందుకొని అధికారం చేజిక్కించుకుంది ఇప్పుడు అదే రీతిలో పార్లమెంట్ ఎన్నికల్లో తమదైన శైలిలో సీట్లు గెలవాలని చాల పక్కద్బందిగా వ్యూహం రచించిన రేవంత్ రెడ్డి సైన్యం. దక్షిణ తెలంగాణ లో పార్టీ బలోపేతం చేసిన విషయం అందరికి తెలిసిందే అయితే ఇపుడు ఉత్తర తెలంగాణ వైపు పార్టీ మొగ్గ చూపిస్తుంది అని చెప్పుకోవచ్చు



ఒకపుడు నిజామాబాద్ జిల్లా అంటే కాంగ్రెస్ పార్టీకి కంచు కోటగా ఉండేది... కాని గత దశబ్దం నుండి జిల్లాలో పార్టీ కనుమరుగైపోయింది. గత బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీని 2014 ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలోని 9 నియోజకవర్గాలలో క్లీన్ స్వీప్ చేసింది అదే విధంగా ఒక పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంది, 2018లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంతొ సరిపెట్టుకుంది, 1 పార్లమెంట్ స్థానాన్ని బీజేపీ గెలుపొందింది. మొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 3 తో సరిపెట్టుకుంది. ఇది ఇలావుండగా ఈసారి పార్లమెంట్ ఎన్నికలపై హస్తం పార్టీ నిజాంబాద్ పార్లమెంటుపై గురిపెట్టింది ఎలాగైనా పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలిచి పంతం నెగ్గించుకొవలని చూస్తుంది. దానికి తగ్గట్టు వ్యూహం తో ముందుకు కదులుతుంది అని తెలుస్తుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి బీజేపీ అదిష్టానం ఇప్పటికే అరవింద్ ధర్మపురికే టికెట్ కన్ఫర్మ్ అయినట్లు స్పష్టం చేసింది, దానిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ నుండి అరవింద్ కి గట్టి పోటీ ఇచ్చే నాయకుడు ఎవర అని ఆలోచనలో పడింది, ఉమ్మడి జిల్లా లొ బలమైన నాయాయకుడు ఎవరైనా వున్నారా అని అనుకునే తరుణంలొ ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అనే పేరు తెరమీదకి వచ్చిందని తెలిసింది.

రాహుల్ గాంధితో మంచి సంభందాలు ఉన్నాయని మరియు ఆర్థికంగా బలంగా ఉన్నాడని వినిపిస్తుంది. అయితే మొన్న జరిగిన శాసన సభ ఎన్నికల్లో బాల్కొడ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీచేసి ప్రత్యర్థి మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేతిలో అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలైన పార్టీ మాత్రం అతని పై ఆశక్తి చూపిస్తుంది అని అనుకుంటున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో అన్ని రౌండ్లలో ముందంజలో వుండి చివరి నాలుగు రౌండ్లలొ మెజారిటీ తగ్గి ప్రశాంత్ రెడ్డి పై స్వల్ప తేడా తో ఓడిపోయాడు. అయినా ఏమాత్రం నిరాశకు గురికాకుండా చురుకుగా కదులుతూ పార్టీ లోనూ కార్యకర్తలతొను అలాగే సమాజా సేవలో ముందుంటున్నారు.

గత దశాబ్దం నుండి బాల్కొండ నియోజకవర్గం లో చాల సామజిక సేవలు చేస్తున్నాడు అని సున్నితమైన వ్యక్తి అని పేరుంది దానిని దృష్టి లో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ సునీల్ రెడ్డి వైపు మొగ్గ చూపిస్తుందని విశ్వసనీయమైన సమాచారం. అటు టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు సైతం కాంగ్రెస్ టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు అని సమాచారం. నేనేం తక్కువ అన్నట్టు కోరుట్ల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సైతం టికెట్ కోసం గట్టి ప్రయత్నాలే చేస్తున్నాడు అని తెలుస్తుంది





అలాగే మాజీ శాసన సభ్యుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు మరియు ముఖ్యమంత్రికి దగ్గరివాడిగా పేరున్న మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనీల్ సైతం టికెట్ కోసం గట్టి ప్రయత్నమే చేస్తున్నారు అని వినికిడి. అలాగే మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఆశించి బంగపడ్డారు. మున్నూరు కాపు వర్గం నుండి ఆకుల లలితకు పార్లమెంటు టికెట్ ఇస్తే మున్నూరుకాపు లను ఆకట్టుకొనికి నిజమాబాద్ లో టికెట్ ఇస్తే బాగుంటది అనే ఆలోచన పైగా ప్రత్యర్థి కూడా ఒకే సామాజికవర్గంకి చెందినవాడు నిజామాబాద్ పార్లమెంట్ పరిది లో ఎక్కువ ఓట్లు ఉన్న సామాజికవర్గం కాబట్టి ఓట్లు చీలి కాంగ్రెస్ ఊపుకి విజయం వర్తిస్తుందని ఆకుల లలిత భావిస్తుందని సమాచారం. బీఅర్ఎస్ నుండి కవిత పోటీకి దూరంగా ఉంటుంది అని సమాచారం, అభ్యర్థి కోసం గాలిస్తున్నారు అని కథనాలు వెల్లువైతునాయి.

ఇది ఇలా ఉండగా.. ఒకానొకప్పుడు సునీల్ రెడ్డి బీజేపీ పార్టీ నుండి బాల్కొండ బరిలో ఉంటారని ప్రచారం జరిగింది కానీ అరవింద్ ధర్మపురి పార్టీ లోకి రాకుండా అడ్డుకున్నారని బయట గుసగుసలు వినపడ్డాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ అరవింద్ కి సరైన వ్యక్తి సునీల్ రెడ్డి అని అనుకుంటున్నారని సమాచారం. బలమైన సామాజిక వర్గం, ఆర్దికంగా స్థిరపడ్డారు, సామాజికంగా ముందుంటారు అన్నీ కలిసి వస్తాయి అని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. సునీల్ రెడ్డి అయితేనే సరైన అభ్యర్థి అని మాటలు వినిపిస్తున్నాయి

సునీల్ కనుగోలు చేసిన సర్వే లో కూడా ముత్యాల సునీల్ కుమారే ముందంజలో ఉన్నారు అని, రాహుల్ గాంధి సర్వేలోనూ రేవంత్ రెడ్డి చేయించిన సర్వే లో ను ముందు వరసలో ఉన్నారని విశ్వసనీయ వర్గాలు తేల్చి చెప్పాయి ఇదే విషయం ఇపుడు ఉమ్మడి జిల్లాలో చర్చనీయాంశం గా మారింది. ఎం జరుగుతుందో చూడాలి మరి పార్టీ ఎవరి వైపు మొగ్గు చూపిస్తుందో అని. సర్వే లన్ని సునీల్ రెడ్డి వైపే ఉండడం విశేషం.



బుధవారం సాయంత్రం సచివాలయం యందు రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరీ మరియు క్యాలెండర్‌లను దానకిషోర్, పురపాలన మరియు పరిపాలన శాఖ, తెలంగాణ ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాబెర్ ఆలీ , కోశాధికారి శ్రీధర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శరత్ చంద్ర మరియు తది ఇతర మునిసిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

## మార్చి 1వ తేదీ నుండి గృహజ్యోతి పథకం అమలు

### విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 28,వాయిస్ టుడే:నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని 18 జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు మార్చి 1వ తేదీ నుండి గృహజ్యోతి పథకం అమలు చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి, అర్హులైన వారికి మార్చి 1వ తేదీ నుండి గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కు జీరో బిల్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైతే గృహజ్యోతి పథకం పొందడానికి అర్హులై ఉండి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోకుండా, ప్రజాపాలన దరఖాస్తులో ఏవైనా వివరాలు సరైనవి లేకపోయినా, లబ్ది పొందక పోయినా తమ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం , మున్సిపల్ కార్యాలయాల్లో విద్యుత్ కనెక్షన్ నెంబర్, తెల్ల రేషన్ కార్డుతో అనుసంధానమైన ఆధార్ కార్డుతో కలిపి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గృహజ్యోతి పథకం అర్హత కలిగిన విద్యుత్ వినియోగదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సమర్పించిన దరఖాస్తు ధ్రువీకరించిన తర్వాత మాకు నమోదు కోసం పంపిస్తారని, అర్హత కలిగిన వారి వివరాలను విద్యుత్ శాఖలో సవరించి జీరో బిల్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఒక వేళ దరఖాస్తు పెండింగ్ లో ఉన్నట్లయితే దరఖాస్తు పరిశీలన అయ్యేంత వరకు విద్యుత్ సిబ్బంది బిల్ వసూలుపై చర్యలు తీసుకోరని తెలిపారు.

## ప్రధాని మోదీ తెలంగాణ టూర్.. మార్చి 4, 5 తేదీల్లో పర్యటన..



హైదరాబాద్: తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఖరారైంది. మార్చి 4, 5 తేదీల్లో ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. 4న ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. అదే రోజు రాత్రి హైదరాబాద్ చేరుకుని రాజ్ భవన్‌లో బస చేయనున్నారు. 5న సంగారెడ్డి జిల్లా పర్యటనకు వెళ్లనున్న ప్రధాని.. అక్కడ పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. మరోవైపు, మార్చి 4న తెలంగాణలో జరగాల్సిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పర్యటన రద్దయింది.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ల వెనుక ఉన్నది ఎవరు...?

**అక్రమ ఇసుక రవాణా ను అడ్డుకున్న అధికార యంత్రాంగం**

**చిట్యాల తల్వేద వెంగపెట్ గ్రామాల్లో పట్టుబడిన ట్రాక్టర్లు**



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 28: నిర్మల్ జిల్లా లో ఇటీవల వరుసగా ఇసుక మాఫియా పై జరుగుతున్న అక్రమాలను వాయిస్ టుడే ధైర్యంగా బయటకు తీసుకురావడంతో అధికార యంత్రంలో కదిలికలు మొదలయ్యాయి. దీంతో బుధవారం నిర్మల్ జిల్లాలోని చిట్యాల తల్వేద వెంగపేట్ గ్రామాలలో అక్రమ ఇసుక రవాణా మాఫియాలపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది ఆర్ఐ మోహన్ మూడు గ్రామాలలో తనిఖీలు చేపట్టి జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకున్నారు ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరనేది ప్రభుత్వ అధికారులు వెల్లడించాల్సి ఉంది వరుస కథనాలు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోవడంలో ఆలస్యమైందని చెప్పవచ్చు గత నెల రోజులుగా విచ్చలవిడిగా రెచ్చిపోతున్న మాఫియా పై గత కొద్ది రోజుల కిందట సంబంధిత కలెక్టర్ ఆదేశానుసారం జిల్లావ్యాప్తంగా చర్యలు మొదలయ్యాయి అవి పూర్తిస్థాయిలో అమలు అవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉంది అయినప్పటికీ కొన్నిచోట్ల ఏర్పాటుచేసిన. సదరు రసీదు చింపే వ్యక్తి యాజమాన్యాలతో సంప్రదింపులు. జరపకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. కొంతమంది అక్రమం మాఫియా దారులు ఇది అదునుగా భావించి రాత్రి వేళల్లో విచ్చలవిడిగా మాఫియాను మొదలుపెట్టారు దీనిపై సంబంధిత పోలీసు లు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ మైనింగ్ అధికారులు కోరుతున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను ఫైన్లు వేయడంతో పాటు సీజ్ చేస్తే మరోసారి ఇలాంటి తప్పులు జరగకుండా ఉండవచ్చు కానీ అలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం ఫైన్ వేసి వదిలేయడంతో వారు మరింత రెచ్చిపోతున్నారు దీంతో సంబంధిత గ్రామాల్లో ఉండే ప్రజలకు అధికారులు అక్రమార్కులు ఒకటయ్యారని అనుమానాలు వస్తున్నాయి ఇప్పటికైనా అధికార యంత్రాంగం గట్టి చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సి ఉంది



## పీవీకి భారతరత్న రావడం జిల్లాకు గర్వకారణం

స్థానిక సిద్ధార్థ హై స్కూల్, కృష్ణానగర్ (బొమ్మకల్) లో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించిన సందర్భంగా సర్వోదయ నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో బుధవారం పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం అధ్యక్షులు పెద్ది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పి వి గారు బహుభాషా వేత్తగా స్థితప్రజ్ఞత కలవాడని కొనియాడారు. గంజి స్వరాజ్ బాబు, జగదీష్ చందర్రావు, కె వి సంతోష్ బాబు, కుసుంబ కృష్ణారావు, సామ నారాయణ మాట్లాడుతూ పివి మన కరీంనగర్ జిల్లాకు చెందిన వారు కావడం ఎంతో గర్వించదగిన విషయమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి వెంకటేశం, తొడుపునూరి దశరథం, సీనియర్ న్యాయవాదులు పెంచాల ప్రభాకర్ రావు, ఎం సత్యనారాయణ, లక్ష్మణ్ రావు, కొత్త ప్రకాశ్, అజయ్ చక్రవర్తి లతో పాటు స్కూలు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీలివ్వడం కాదు రేవంత్.. 2 లక్షల రుణమాఫీ చేసి చూపించు

### విజయ సంకల్ప యాత్రలో భాగంగా బోధన్ సభలో ఈటల రాజేందర్



బోధన్ : సంపన్న రాష్ట్రంలో లక్ష రూపాయల రుణమాఫీ కేసీఆర్ చేయలేకపోయారని, అలాంటిది రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు బీజేపీ సీనియర్ నేత ఈటల రాజేందర్. కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసమే ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీలిచ్చిందన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా బోధన్ సభలో పాల్గొన్నారు రాజేందర్. కాంగ్రెస్ చెబుతున్నట్టుగా రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయాలంటే రూ. 34 వేల కోట్ల రూపాయలు కావాలన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ప్రజలు నమ్మగలరా అని ప్రశ్నించారు ఈటల. ఒకవేళ రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటే తాను, రాజకీయల నుంచి తప్పుకుంటానన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతులకు ఇచ్చిన 2 లక్షల రుణమాఫీ ఒక సంవత్సరంలో చేసే దమ్ము రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదన్నారు ఈటల. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో మహిళలకు రూ. 2,500, 2 లక్షల రుణమాఫీ, 3లక్షలు వడ్డీ లేని రుణాలు, 10 లక్షల మహిళలకు వడ్డీ లేకుండా రుణమిచ్చే విషయం కావొచ్చు.. ఇవి అమలు చేస్తే.. నాలాంటి వాడ్ని రాజకీయాల నుంచి తప్పుకుంటానని కొద్ది రోజులు చెప్తున్నానన్నారు ఈటల. కాంగ్రెస్ హామీలపై చర్చించేందుకు అబిడ్స్ సెంటర్లో చర్చకు సిద్ధమన్నారు. పేదోళ్లకు మూడు కోరికలుంటాయన్నారు. సొంతింటి కల, 2500, 2 లక్షల రుణమాఫీ, పింఛన్లు సకాలంలో రావాలని కోరుకుంటారన్నారు. పదేళ్లలో కేసీఆర్ దేశంలో ఏ ముఖ్యమంత్రి, ప్రధాని చేయలేని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తానని కోతలు కోశాడని.. చివరకు ఏమైందో చూశామన్నారు ఈటల. కేసీఆర్ ఇళ్ల గురించి చెప్పిన హామీలు అమలు కాలేదని.. కానీ ప్రధాని నరేంద్రమోడీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేశారన్నారు.